డీఎంఎఫ్ బిల్లులు ఏవీ..!

రెండేళ్లుగా నిరీక్షణ- ఆర్థిక ఇబ్బందుల్లో కాంట్రాక్టరు- జిల్లా కలెక్టర్ స్పందించేనా?

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వలసపల్లె రస్తాలో రూ.2.60కోట్ల వ్యయంతో మురుగు కాలువ, సిమెంటు రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయి దాదాపు రెండేళ్లు కావస్తున్నా సంబంధిత డీఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్) నిధులు మంజూరుకాకపోవడంతో సదరు కాంట్రాక్టరు ఆందోళన వ్యక్తం చేస్తున్న ఘటన ఇక్కడ చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్ సారధ్యంలో డీఎంఎఫ్ ట్రస్టు పేరిట ప్రత్యేక నిధులు ఉంటాయి. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన హరికిరణ్ అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి వినతిమేరకు ఈ పనులను మంజూరు చేశారు. పనులు పూర్తి అయినప్పటికీ ఇందుకు సంబందించిన బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టరు లబోదిబోమంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సారధ్యంలోని నిధుల విడుదలకే ఏళ్ల సమయం పడితే ఇతరత్రా పనుల సంగతి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ పనులను పూర్తి చేసిన కాంట్రాక్టరే పురపాలిక నూతన కార్యాలయ భవనంతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్ పనులను కూడా దాదాపు పూర్తి చేయడం జరిగింది. అలాగే 2017-18 ఆర్థికసంవత్సరంలోని రూ.26లక్షలు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో మైలవరం దక్షిణ కాలువ వెంబడి సుందరయ్య నగర్ కాలనీ వాసుల రస్తా సౌకర్యార్థం సిమెంటు రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేశారు. అయితే ఇందులో మున్సిపల్ కార్యాలయానికి సంబందించి రూ.50లక్షలు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.26లక్షల మేర బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో సదరు కాంట్రాక్టర్ ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్నట్లు సమాచారం. ఈ కారణంగానే ఆయా భవనాల మిగులు పనుల పూర్తికి ప్రతిష్టంభన నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నిర్మాణ దశలో ఉన్న ఈ భవనాలను పరిశీలించి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరి ఉన్న సంగతి తెలిసిందే. అయితే బిల్లులు అందకపోవడంతో తానేమి చేయలేనని సదరు కాంట్రాక్టరు కొద్దిమేర పనులను పెండింగ్‌లో ఉంచారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సదరు కాంట్రాక్టరు చేసేదేమీ లేక బిల్లుల కోసం ఎదురుచూస్తున్న దృశ్యం కనిపిస్తోంది. బిల్లులు సకాలంలో అందక ఇబ్బందులతో సదరు కాంట్రాక్టరు సతమతమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మున్సిపల్ ఆర్డీ మూర్తి ఇటీవల ఇక్కడికి వచ్చి ఈ భవనాలను సందర్శిం చడం జరిగింది. ఆయన పనులు వెంటనే పూర్తి చేసి భవనాలను అందు బాటులోకి తేవాలని ఆదేశించడం మినహా బిల్లుల మంజూరులో నెలకొన్న ప్రతిష్టంభనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడం గమనార్హం. అధికారులు నిర్మాణ దశలో కాంట్రాక్టర్లపై పనుల పూర్తికి తీవ్ర ఒత్తిడి తేవడం పరిపాటిగా మారింది. అదే సమయంలో సకాలంలో బిల్లులు మంజూరయ్యేలా చేస్తే ఇతరత్రా అభివృద్ధి పనుల్లో కూడా వేగం పుంజుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ తన పర్యవేక్షణలోని నిధులను విడుదల చేయడం ద్వారా కాంట్రాక్టర్ల వెతలకు ముగింపు పలకాలని పలువురు కోరుతున్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుతో విద్యార్థులకు మంచి భవిష్యత్

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశవిదేశాలలో ఉద్యోగాలు కొరకై హెూటల్ మేనేజ్మెంట్ అభ్యసించు విద్యార్థులు ఉద్యగాలు పొందుతున్నారు. ఆకర్షణీయమైన జీతంతో భవిష్యత్తు కార్యాచరణతో పాటు విద్యార్థులకు మంచి భవిష్యత్తు పొందుతున్నారు. విద్యార్థులు హెూటల్ మేనేజ్మెంట్ చేసిన వారు తరువాత టూరిజం అనుబంధ సంస్థలతో పాటు ఎయిర్లైన్స్, రైల్వేస్, క్రూజ్ షిప్పింగ్ ఇండస్ట్రీస్లో మంచి ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. దీనికి తోడు నైపుణ్యం కలిగిన విద్యార్థులు విద్యార్థినిలు సర్వీస్ ఇండస్ట్రీలో ఉద్యోగ అవకాశాలు ఐటీ బ్యాంకింగ్, హాస్పటల్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు అడ్వర్టైజింగ్ మరియు మార్కెటింగ్ సంస్థలలో మంచి అవకాశాలు పొందుతున్నారు. ఏయిర్ ఫోర్స్, నేవిలో కూడా మంచి అవకాశాలు కలుగుతున్నాయి. బ్లూమ్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ 1994లో స్థాపించిన సంస్థలో వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు విదేశాలలో మరియు మన భారతదేశంలో వివిధ హెూదాల్లో ఉద్యగాలు చేస్తున్నారు. బ్యామ్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ లో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు, 10ంఇంటర్, తర్వాత అతి తక్కువ ఫీజుతో విద్యార్థులకు 2023-24 సంవత్సరంకు గాను అడ్మిషన్స్ జరుగుచున్నవి. దీంతో బాబు పదవ తరగతి విద్యార్థులకు ముఖ్యంగా పది పాసయిన విద్యార్థులకు డిప్లొమా, డిగ్రీ పాయిన విద్యార్థులకు, పి.జి. డిప్లమా కోర్సులు కూడా అందిస్తున్నారు. ఈ కాలేజ్ (బ్లూమ్స్ కాలేజ్) ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధంగా మరియు జె.న్.టి. ఈ అనుబంధంతో నడుస్తున్నది. చదువుతో పాటు ఉద్యోగం కూడా విద్యార్థులు విద్యార్థినిలు పొంద వచ్చు. వివరాల కొరకు ఫోన్: 7337228820, 9966742488లను సంప్రదించగలరు.

దిగ్విజయంగా ముగిసిన కేజీ సెట్ 2కే23

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల కేఎల్ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో మే 1వ తేది నుండి 4 వ తేదీ వరకూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కేజీసెట్ -2కె3 విజయ వంతంగా ముగిసినదని కళాశాల ప్రదానాచర్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఈ పరీక్షా ఫలితాలను మే 30 వ తేదీన విడుదల చేస్తామని తెలుపుతూ ఈ కేజీ సెట్ 2 కే 23 ఏపీ ఎంసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహిం చామని, తద్వారా ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే ఎంసెట్ పరీక్ష పట్ల అవగాహనతో పాటు, అనుభవ సామర్థ్యా లు మెరుగుపడతాయని కేజీ సెట్ నిర్వాహకులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి నాని విద్యార్థిని విద్యార్థులకు మీయొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఆల్ ద బెస్ట్ అని తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధికై కేంద్ర మూలాలు, అధ్యాపక సిబ్బంది, వసరుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రటరీ కందుల రాజేశ్వరమ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కే ఎల్ ఎం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, వివిధ విభాగాధిపతులు, కేజీ సెట్-2కే23 కన్వీనర్ టి కిషోర్ కుమార్, అడ్మిషన్ కమిటీ డీన్ కె. రామ్మోహన్ రెడ్డి, సెట్ కార్య నిర్వాహక సిబ్బంది, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేసారు.

వేసవి వినోదం 4వ రోజు యువనాయకుని 3వ వర్ధంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జన విజ్ఞాన వేదిక యువ నాయకుడు సత్యనారాయణ రెడ్డి మూడవ వర్ధంతి వేసవి వినోదం లో నిర్వహిం చడం అయినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ సత్యనారాయణ కెమిస్ట్రీ లెక్చరర్ గా పని చేస్తూ తన భోధనతో యువకులను ఆకట్టుకునే వాడు. జనవిజ్ఞాన వేదికలో యూత్ ఏ విధంగా ఉండాలి, సైన్స్ పట్ల ఎటువంటి అవగాహన కలిగి ఉండాలి అనే వాటి మీద తన విద్యార్థులను పదుల సంఖ్యలో అన్ని జిల్లాల్లో తయారు చేశారు. ప్రస్తుతం 50 మంది యువత జన విజ్ఞాన వేదికలో ముఖ్యమైన బాధ్యతల్లో ఉంటూ సైన్స్ ప్రచారంలో పాల్గొంటున్నారంటే అది ఆయన ఘనతే. సత్యనారాయణ రెడ్డి నిరాడంబరంగా ఉంటూ, విద్యార్థులకు కెమిస్ట్రీ బోధిస్తూ, పేద విద్యార్థులను చదివిస్తూ తన జీవితాన్ని వారి కోసమే త్యాగం చేసిన మేధావి. 40 సంవత్సారాలకే 4మే 2021 న హఠన్మరణం పొందారు. తన పుట్టిన ఊరు సానిక వరంలో లైబ్రరీ కట్టిస్తూ మధ్యలోనే చనిపోయారు. ఆయన కట్టిస్తున్న లైబ్రరీ నిర్మణము పూర్తి కావచ్చిందన్నారు. ఈరోజు వేసవి వినోదంలో డాన్స్, పాటలు, సైన్స్ ప్రయోగాలు చేసి బోధించడం జరిగింది. విద్యార్థులు కు ఆపిల్ కన్న అరటి మిన్న అని తెలియజేసేటట్లు అరటి పండును స్నాక్ గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ప్రధాన కార్యదర్శి జగదీష్, జెవివి ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, చెకుముకి కన్వీనర్ కిరణ్, యూత్ లీడర్ మధుసూదన్, సమతా నాయకురాలు కామేశ్వరమ్మ డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

8నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు ఈనెల 8వ తేది నుండి జూన్ 11వ తేది వరకు వేసవి విజ్ఞాణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్ తెలిపారు. ఈ సంధర్భంగా విధ్యార్థులకు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు స్టోరీ లిజనింగ్, పుస్తకాలు చదవడం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, జిరాఫీ చెస్ మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విధ్యార్ధిని, విధ్యార్థులు ఈ వేసవి విజ్ఞాణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 94919 42221 అనే నంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

కబ్జాదారుల నుండి మా భూమిని కాపాడండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఉక్కాయ పల్లె గ్రామ పొలం పొలానికి సంబంధించిన ఖాతా నెంబర్ 679, సర్వే నెంబర్ లోని 623, 648/2, 648/ ఏ 2 లకు సంబంధించిన 0.67 సెంట్లు విస్తీర్ణం గల భూమి అక్రమంగా తలపునేని శ్రీనివాసులు వెంకటరమణలు ఆన్లైన్లో చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సిర్ల సుదర్శన్ తెలిపారు మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు సంబంధిత అధికారులకు వినతిపత్రం ద్వారా తెలిపారు. మేము చాలా పేదవారము కూలీనాలీ చేసుకుంటూ ఆ భూమిలో పంటలు వేసుకుని జీవించే వారం కావున ఆ స్థలాన్ని దౌర్జన్యంగా వీరు ఆక్రమించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి మా భూమిని కాపాడి మాకు న్యాయం చేయాలని కోరారు.

వాలంటీర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి:ఏఐటీయుసి

విశాలాంధ్ర-కడప రూరల్ : గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లతో గత నాలుగు సంవత్స రాలుగా గొడ్డు చాకిరి వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతనాలు ఇవ్వకుండా ఉగాది పురస్కారాలు కూడా ఇప్పటికే రెండు మార్లు వాయిదా వేసి కాలయాపన చేయడం తగదని తక్షణం పురస్కారాలు ఇవ్వాలని ఏఐటీయుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా డిమాండ్ చేశారు. గురువారం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభమైనప్పటీ నుంచి ఇప్పటివరకు గౌరవ వేతనం పేరిట 5000రూపాయలతో సరిపెడు తూ వస్తున్నారని రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలతో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాల పేరిట ఉద్యమాన్ని నీరుగార్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సచివాలయం పరిధిలో కన్వీనర్లను, గృహసారథులను తీసుకొచ్చి అటు సచివాలయ ఉద్యోగస్తులను ఇటు వాలంటీర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. గ్రామ వాలంటీర్లను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూడకుండా విరికి కనీస వేతనాలు 15 వేల రూపాయలు గానీ, 10 వేల రూపాయలు గాని అమలు చేసి తక్షణం అమల్లోకి తీసుకురావాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు,ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉగాది పురస్కారాల పేరిట గత రెండు సంవత్సరాల నుంచి ఇస్తున్న ఈ ఏడు ఇప్పటికే రెండు మార్లు వాయిదా వేశారని దీంతో వాలంటీర్లు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారని వారిలో ఆందోళనలు మొదలుకాకముందే తక్షణం ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కే. లింగన్న, సుబ్బరాయుడు లు పాల్గొన్నారు.

వాలంటీర్ల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల రిజర్వేషన్ల ప్రకారం ఎంపిక చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ ఫణిరాజ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఖాళీగా ఉన్న వాలంటీర్ల స్థానంలో కొత్త నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానించా మన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 6వ తేదీ లోపల ఎంపీడిఓ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. సిద్దవటంలో ఓసీ (జనరల్), పొన్నవోలులో ఎస్.సి (మాల) మాధవరం -1లో బీసీ-బి (జనరల్) కేటగిరీలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 18 సంవత్సరములు నిండి ఉండి 35 సంవత్సరాల లోపల ఉన్న వారు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవా లన్నారు. 7వ తేదీన దరఖాస్తులు పరిశీలన, 8,9వ తేదీల్లో ఇంటర్వ్యూలు, 10వ తేదీన ఎంపికయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామన్నారు. అలాగే ఎంపికయిన వాలంటీర్లు 11వ తేదీన శిక్షణ తీసుకుని విధుల్లో చేరుతారని ఆమె తెలిపారు.

ప్రజా సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలు ఎదుర్కుం టున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిం చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల బీజేపీ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం గంటూరులో జరిగిం దని రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాకంటిక పాలన, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆయా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తీర్మాణం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చార్జీషీట్ దాఖలు చేయడం సమస్యలను పరిష్కరించడంలాంటి చర్యలు బీజేపీ చేపట్ట డం జరుగుతుం దన్నారు. అందులో భాగంగానే ప్రొద్దు టూరు నియోజిక వర్గంలో 267 పోలింగ్ బూత్‌ల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే 200పైబడి బూత్ కమిటీలను నియమించామని అన్నారు. 5బూత్ కమిటీల ను కలిపి ఒక శక్తి గ్రూప్‌గా ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రంలో 2019 నుండి నడుస్తున్న ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాన్ని అప్పులమయం చేశాయని, తిరిగి ప్రాంతాయ పార్టీలను అధికారం కోసం తాపత్రయపడడం మరింత అప్పులమయం పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 10.43వేల కోట్లు అప్పు ఉందని నవరత్నాలు, సంక్షేమ పథకాలు పక్కన పెడితే ఉన్న అప్పు ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామి క అవకాశాలు, మరో పక్క అప్పులు తీరుస్తూ ముందస్తు ప్రణాళికలతో సిద్ధం అవడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటుం దన్నారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా ప్రోగ్రాం మెంబర్ జీలాని, బీజేపీ పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కలకడ : నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మండలంలోని ఏనుగొండపాలెం పంచాయ తీ బద్దిరెడ్డి గారి పల్లెకు చెందిన గుర్రంకొండ కృష్ణప్ప భార్య రెడ్డమ్మను, ఆమె కుమార్తె లక్ష్మి దేవి లను, అదే గ్రామానికి చెందిన రెడ్డమ్మ బావ వెంకట రమణ, అతని భార్య వెంకట లక్ష్మమ్మ వెంకటరమణ బంధువులు పట్టాభి, పట్టాభి కుమారుడు నరసింహులు కలిసి పాత కక్షలు కారణంగా దాడి చేసి గాయపరిచారని రెడ్డమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తే అరెస్టులా : పుత్తా ఎల్లారెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : పులివెందుల నియోజవర్గం చక్రయ పేట మండలం సురభి గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన ఘటనలో భాగంగా తెలుగు యువత జిల్లా జనరల్ సెక్రటరీ అక్కుల విజయకుమార్ రెడ్డిఅరెస్ట్ చేసి గత మూడు రోజులు అవుతున్న ఇంతవరకు కోర్టు ముందు హాజరు పడతలేదని తెలుగుదేశం జిల్లాతెలుగు యువత అద్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల ప్రోత్సాహంతో కొంతమంది పోలీస్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ విజయకుమార్ రెడ్డినీ తీవ్రంగా కొట్టి హింసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నాయకుల అవినీతిని అక్రమాలను ప్రశ్నించడం కూడా నేరమేనన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని అరెస్ట్ చేసిన వారిని వెంటనే నాయ స్థానం ముందు హాజరు పరచాలని లేని పక్షాన తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ ద్వారా న్యాయ స్థానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాష, నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవిని జిల్లా బహిష్కరణ చేయాలి



విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయ పేట మండలం నాగులగుట్టపల్లి గ్రామంలో భూవివాదానికి సంబంధించిన వ్యవహారంలో చిచ్చు పెట్టిన టీడీఈ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని జిల్లా బహిష్కరణ చేయాలని 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్, వైసీపీ నాయకులు కృష్ణమూర్తి, కోళ్ల భాస్కర్, చలపతిలు డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ చక్రాయపేట మండలంలో ఒక క్లియర్ ల్యాండ్ డాక్కుమెం టులతో రియల్ ఎస్టేఁ వాపారులపైకి సినీ ఫక్కీలో మారణాయుదాలతో మంది మార్బలంతో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నారన్నారు. బీటెక్ రవి అంటే పులివెందుల ప్రాంత ప్రజలకు తెలియదని అలాంటప్పుడు తాము ఎలా ఓటేస్తామని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా అది అభివృద్ధి జరిగిందంటే అది వైఎస్ కుటుంబ సభ్యుల వల్లనే అని బీటెక్ రవి గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు. చీటికి మాటికి అధికారం అడ్డుపెట్టుకుని విమర్శలు చేస్తున్న రామగోపాల్‌రెడ్డి తాము అధికార దుర్వి నియోగానికి పాల్పడి ఉంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేవారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక టీడీపీ సీనియర్ నేత శ్రీనివాసులురెడ్డి, బీటెక్ రవి, రామగోపాల్‌రెడ్డిలు పత్రికా ప్రకటలను చేస్తున్నారన్నారు. ఒక ఎమ్మెల్సీ హెూదాలో ప్రతిసారి అధికారుల ను అడ్డుపెట్టుకుని భయభ్రాంతులకు గురిచేస్తూ తాము అధికారంలోకి వస్తే అంతుచూస్తామంటూ భయపెట్టడం సమంజసమేనా అని వారు ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా వైఎస్ కుటుంబ సభ్యుల విజయాన్ని ఆపడం ఎవరితరంకాదని వారు పేర్కొన్నారు. కావు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న బీటెక్ రవిని వెంటనే జిల్లా బహిష్కరణ చేయాలని వారు మరోసారి డిమాండ్ చేశారు.

మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, జరుగుతున్న పనులను స్థానిక తహసీల్దార్ ఈశ్వరయ్యతో కలిసి ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు. అదే విధంగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న పనుల వల్ల సిబ్బంది వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వెలుగు కార్యాలయంలో కూడ ఇబ్బంది కలగకుం డా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామయ్య, గొడ్లవీడు సర్పంచ్ బసిరెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ జోగయ్య పాల్గొన్నారు.

పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్నా

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని గాలివీడు అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ హై స్కూల్ ఆవరణలో పేద ముస్లిం పిల్లలకు గురువారం ఉచిత ఖత్నా (వడుగులు) కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పలువురు ముస్లిం మైనార్టీ నాయుకులు ప్రముఖులు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజుమాన్ కమిటీ వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని వారు తెలిపారు. వడుగులు చేయిం చుకోవడం వల్ల సైన్స్ పరంగా ఎన్నో లాభాలు ఉన్నాయని తెలియ జేశారు. అనంతరం సుమారు 120 మంది పిల్లలకు ఖత్నా నిర్వహించారు. ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. ఖత్నా చేయించుకున్నవారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

సుండుపల్లె పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -సుండుపల్లె : స్థానిక పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ఆకస్మి కగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బయట రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ సరఫరాను అరికట్టేందుకు 11 చెక్పోస్టులను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఏవైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. అదే క్రమంలో కర్ణాటక రాష్ట్రంలోని సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో గల కర్ణాటక వాసులకు ఎవరైనా ఎటువంటి ప్రలోభాలు చూపకుండా చర్యలు తీసుకుం టున్నామని ఆయన తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమా లకు సంబంధించిన వివరాలనైన బాధ్యతగల పౌరులుగా పోలీసులకు చేయాలని ఆయన అన్నారు. ఇదే క్రమంలో మం డలంలో గల సమస్యల పట్ల ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. మండలంలో ముఖ్యంగా మట్టి ఇసుక అక్రమ రవాణా విషయమై ఆయన దృష్టికి పలువురు తీసుకెళ్లగా, అటువంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సై రామకృష్ణారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మురాదియానగర్, నాగరాజుపేట బ్రిడ్జిల సాధనకు దశలవారీ పోరాటం

కరపత్రాల విడుదలలో అఖిలపక్ష నేతల పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో గుర్రాలగడ్డ - మురారి నగర్, నాగరాజు పేట - లా కాలేజీ బ్రిడ్జిల సాధనకై దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు గురువారం కరపత్రాలను విడుదల చేసిన అఖిలపక్ష నేతలు హమీద్, బాబు బాయ్, బి హరి ప్రసాద్, అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి, గాలి చంద్ర, రామ్మోహన్ రెడ్డి, జాకీర్ మౌలానా, జహీరుద్దీన్, ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ బుగ్గ వంక వరదల నేపథ్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శాశ్వత పరిష్కారానికి రక్షణ గోడలతోపాటు, వంతెనలు బ్యూటిఫికేషన్ పనులకు శ్రీకారం చుట్టినప్పటికీ స్థానిక నేతల ఆస్తుల రక్షణ కోసం పేదల ఆస్తులను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. వైయస్సార్ మరణానంతరం నిధుల లేమితో పరులు పురోగతి సాధించ లేదన్నారు. నగరంలో జనాభా రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బుగ్గ వంక ఇరువైపులా ప్రజల రాకపోకలకు సౌకర్యంగానున్న పాత బ్రిడ్జిల స్థానంలో కొత్త బ్రిడ్జిల నిర్మాణం జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గుర్రాలగడ్డ - మురారి నగర్, నాగరాజు పేట- పాత లాకలాశాల బ్రిడ్జిల నిర్మాణానికి స్థానిక అధికార పార్టీ నేతల ఒత్తిడి కరువైందన్నారు. తండ్రి ఆశయాలు నెరవేరుస్తానన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటుతున్న నిధుల కేటాయింపు చేయకపోవడం విచారకరమన్నారు. బ్రిడ్జిల నిర్మాణం జరగకపోవడంతో ఇక్కడి ప్రజలు రోజువారి కూలీకి, విద్యా సంస్థలకు, చిన్న చిన్న వ్యాపారాలకు పోయే వారు పడుతున్న కష్టాలు ఉన్ననాతీతమన్నారు. రాబోయే కాలంలో మరింత రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బ్రిడ్జిలు రోడ్ల అనుసంధానం పెరగాల్సిన అవసరం ఉన్నది అన్నారు. ఇప్పటికైనా మేయర్, డిప్యూటీ మేయర్, డిప్యూటీ సీఎం చొరవ తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి యుద్ధ ప్రాతిపదిక నిర్మాణానికి శ్రీకారం చుట్టాలన్నారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కే.సి. బాదుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా సురేష్ , నగర కార్యదర్శి మైనుద్దీన్, వలసగాళ్ల సుబ్బరాయుడు, బ్రహ్మం, సిపిఎం నాయకులు ఫరూక్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులు పరిశీలన

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ఫేస్ -2 నాడు - నేడు పనులను పరిశీలించినట్లు ఎంఈఓ శంకరయ్య తెలిపారు. మండలంలోని మాధవరం -1 ఎంపిపి స్కూల్, అంగన్వాడీ కేంద్రం, మిట్టపల్లి ఎంపిపి స్కూల్, అంగన్వాడీ కేంద్రం, పెద్దపల్లి స్కూల్ వంటగది, బాత్ రూమ్స్, కరెంటు వైరింగ్ పనులు, అంగన్వాడీ కేంద్రం, బంగారుపేట ఎంపిపి స్కూల్, అంగన్వాడీ కేంద్రం, బెటాలియన్ హై స్కూల్, ఎంపిపి స్కూల్, అంగన్వాడీ బాత్ రూమ్స్, నేకనాపురం ఎంపిపి స్కూల్ ను తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రం బాత్ రూమ్ ఫేస్ -2 నాడు - నేడు పనులను గురు వారం పరిశీ లించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఆకేపాటి, అజయ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని పెదినేని కాలువ పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల పిలుపుమేరకు నూతన వధూవరులు చంద్రమోహన్ నాయుడు, సౌజన్యలను కడప అన్నమయ్య జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలు వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు మిన్నం గంగిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపురెడ్డి ఆరంరెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, వెంకటరమణ ప్రసాద్ రెడ్డి, నాగార్జున, మునిస్వామి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్ని దానాల కన్నా అన్నదానం మహా పుణ్య కార్యమని 22వ డివిజన్ ఇంచార్జ్ ఈటె రామచంద్రయ్య అన్నారు. గురువారం బోలా పద్మావతి రెండవ వర్ధంతి సందర్భంగా బోలా జయరాం, బోలా చక్రధర్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ప్రధాన కూడలిలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఈటె రామచంద్రయ్య మాట్లాడుతూ బోలా పద్మావతి 1987 నుండి 2021 వరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో కలిసి నడిచిందన్నారు. రాజారెడ్డి వీధితో ఆమె రాజకీయ ప్రస్థానం ప్రారంభించారని తెలిపారు. మూడుసార్లు కౌన్సిలర్ గాను మూడుసార్లు కార్పొరేటర్ గాను విజయం సాధించారని తెలిపారు. ఆమె సేవలను గుర్తించిన ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, రవి రెడ్డి, వైసీపీ నాయకులు కలిసి సమిష్టి నిర్ణయంతో మా కాలనీకి బోలా పద్మావతి కాలనీగా నామకరణం చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఆమె పార్టీకి ఎన్నంటే ఉంటూ సేవ చేసేందుకు మా కుటుంబం ఎల్లప్పుడూ వైసిపి పార్టీతోనే ఉంటుందని తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే, జడ్పీచైర్మన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఎన్ఆర్ఐ గజ్జల ఓబుల్‌రెడ్డి నూతనంగా నిర్మించిన నాలుగు అంతస్తుల భవనాన్ని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై గజ్జల ఓబుల్‌రెడ్డి ఆయన సతీమణిలను అభినందించారు. గజ్జల ఓబుల్‌రెడ్డి మామ సిగె సుబ్బారెడ్డి మంచి వ్యక్తి అని సిగె సుబ్బారెడ్డి వ్యవసాయంతోనే ఎదిగారని వారి కుమార్తెను ఓబుల్‌రెడ్డి వివాహం చేసుకోవడం ఓబుల్‌రెడ్డి విదేశాలకు వెళ్లి బాగా అభివృద్ధి చెందిన ఒంటిమిట్టలోనే నూతనగృహ ప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. వీరి అల్లుడు ఎన్ఆర్ఐ సిగె రమణారెడ్డి కూడా వైసీపీ కార్యకర్త అని రమణారెడ్డి మంచి రాజకీయ భవిష్యత్ ఉందని వారు పేర్కొన్నారు. ఈ నూతన గృహం అత్యంత అద్భుతంగా ఉందని మరింత హంగులతో నిర్మించడంతో ఆకర్షనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, చేలూరు శేషారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులురెడ్డి, సచివాలయ మండల కోఆర్డినేటర్ దున్నూతల రఘురామిరెడ్డి, సాలాబాద్ బుజ్జి, టీటీడీ కాంట్రాక్టర్ చిట్టేపల్లి సుబ్బారెడ్డి, బందా రుపల్లె సుబ్బారెడ్డి, నందలూరు మండలానికి చెందిన అరిగెల సౌమిత్రి (సౌమ్యనాథస్వామి దేవాలయ మాజీ చైర్మన్) పెద్ద ఎత్తున మహిళలు, బంధువులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. అనంతరం అందరికీ భోజన వసతి కల్పించారు.

నేడు పుష్పగిరిలో గిరిప్రదక్షిణ

విశాలాంధ్ర వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరి మహాక్షేత్రంలో జిల్లా వారసత్వ సంపద యొక్క వైభవాన్ని, ఘన చరిత్రను తెలియజేస్తుందని భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ జీవితకాల సభ్యుడు, పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన జిల్లా సభ్యులు సట్టి భారవి తెలిపారు. నేడు వ్యాస పౌర్ణమి, బుద్ధ పౌర్ణమి సందర్భంగా గిరిప్రదిక్షిణ ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులు, యాత్రికులు, స్థానిక ప్రజలు, నగర వాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

రైతులు వ్యవసాయాన్ని మెరుగుపర్చుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : ప్రభుత్వం కల్పించిన బోర్ నీటితో రైతులు వ్యవసాయం మెరుగుపరుచుకోవాలని తద్వారా లబ్ధి పొందాలని సి ఆర్ డి డిప్యూటీ కమిషనర్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని దిగువపల్లి గ్రామంలో వైయస్సార్ జలకల కింద వేసిన బోర్ లెవెల్స్ తనిఖీ చేశారు. బోర్ విద్యుత్ సౌకర్యం మోటార్ గురించి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు నీటి సౌకర్యంతో సకాలంలో పంటలు పండించుకొని అధిక దిగుబడి తీసుకొని లావాదాయకంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఏపీడి సోమశేఖర్ రెడ్డి, డ్రామా అంబుడజ్ మెన్ సాంబశివరెడ్డి, సోషల్ ఆడిట్ డిఆర్పిలు శివకుమార్ ,శివయ్య, ఏపీవో పార్థసారథి, ఈసీ అన్నా నాయక్,మాజీ సర్పంచ్ హరికేశవ రెడ్డి, క్లస్టర్ టిఏలు సుబ్బారెడ్డి, వీరాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రొబేషన్ డిక్లరేషన్ పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురికి గురువారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్, ప్రొబేషన్ డిక్లరేషన్ పత్రాలను అందజేశారు. కాగా పట్టణంలోని 9 సచివాలయాలకు సంబందించి గతంలో 54 మందికి ఈ పత్రాలు అందగా ప్రస్తుతం నలుగురికి పత్రాలు అందాల్సి ఉంది. అయితే ప్లానింగ్ కార్యదర్శి శ్రీహరిత మినహా మిగిలిన చంద్రావతి, సురేష్, శివాంజనేయరెడ్డిలకు గురువారం వాటిని అందజేశారు. శ్రీహరితకు కూడా త్వరలోనే ఆర్‌డీ నుండి డిక్లరేషన్ పత్రం రానుందని కమీషనర్ జగన్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దాశరథి, ఆర్ఓ గంగిరెడ్డి, మేనేజర్ పుల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా రెండో రోజు మోక్షణారాయనుడి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర- కమలాపురం : మండల పరిధి లోని రామాపురం పుణ్యక్షేత్రం శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షణారాయనుడు శేషవాహనంపై, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మాడవీధుల్లో అత్యంత వైభవోపే తంగా, నయనానందకరంగా రతోత్సవం నిర్వహించారు. రెండో రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో ఉదయం అభిషేకాలు, మండప ఆరాధన, అరునపారాయనం, సాయంత్రం హెూమాలు, నిర్వహించారు. అలయనిర్వాహ కులు కాశి భట్ల సాయినాథ్ శర్మ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-వేంపల్లె: రహదారి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపాల్‌నాయక్ హెచ్చరించారు. వేంపల్లె స్టేషన్ పరిధిలో గురువారం వావనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవమరించే వాహన యజమానులకు జరిమానా విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు ప్రభుత్వం నిబంధనలు ప్రవేశపెట్టిందన్నారు. వీటిలో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనచోదకులు శిరస్త్రానం ధరించకపోవడం, అధికలోడుతో వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. నిబంధనలు ఉల్లంఘించే ఏ స్థాయి వారైనా సరే పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

జగనన్న శాశ్వత భూహక్కులో తప్పుల తడకలు

అయోమయంలో అన్నదాతలు

విశాలాంధ్ర-వేముల: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత హక్కులో తప్పుల తడకలు ఉన్నట్లు రైతులు గుర్తించారు. దీంతో అన్నదాలు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు సర్వేలో లోపాలు తలెత్తడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. భూతగాదాలకు స్వస్తి పలకాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమం అందుకు విరుద్ధంగా ఉందని వేముల రైతులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు వేముల మండలం పెండ్లూరు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదట రీ సర్వే చేశారు. అత్యాధునిక సాంకేతిక డ్రోన్ల సాయంతో సర్వే చేశారు. రీ సర్వే తర్వాత భూ సమస్యలు పరిష్కారమవుతాయనుకుంటే కొత్త సమస్యలు తలెత్తాయి. రీ సర్వే తర్వాత ఇచ్చే శాశ్వత భూహక్కు పట్టాదారు పాసుపుస్తకాలల్లో రైతుకు చెందిన ఎకరాలకు ఎకరాలు విస్తీర్ణం నమోదుకాలేదు. లక్షరూపాయలు ఖర్చుతో సర్వే చేస్తే ఈ విధంగా తప్పులు దొర్లడం అయోమయానికి గురిచేస్తోంది. ఇది అధికారుల తప్పిదమా.. లేక సాంకేతిక లోపమా అంటూ రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుండగా రీసర్వే చేసిన పాసుపుస్తకాలు తీసుకోలంటూ అధికారులు రైతులను కోరుతున్నారు. అయితే రీ సర్వేలో తప్పుల తడకలు ఉన్నందున రైతుల తీసుకునేందు ససేమిరా అంటున్నారు. ఒకవేళ పాసుపుస్తకం తీసుకోవాలంలే బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు వేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రీసర్వే పాసుపుస్తకంలో ఉన్న విస్తీర్ణం మీ సేవలో తీసుకునే ఒన్‌బి అడంగల్‌లో తేడా వస్తోందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతానికి పాసుపుస్తకాలు తీసుకోవాలని తహశీల్దార్ చెబుతున్నారు. తప్పులున్నట్లు అర్జీలు ఇస్తే ఆ తర్వాత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం చేస్తామని రెవెన్యూ అధికారులు చెబుతున్నట్లు రైతులు వెల్లడించారు. ఒకవేళ పాసుపుస్తకాలు తీసుకున్న నేపథ్యంలో భవిష్యత్‌లో నమోదుకానీ విస్తీర్ణం మీకు వర్తించదంటే అప్పుడు మా పరిస్థితి ఏమిటనీ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు అధికారుల ఉంచి స్పష్టమైన హామీ రాలేదని రైతులు వాపోతున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్లను ఉపయోగించి చేపట్టిన రీ సర్వే తప్పులతడకగా ఉండటం రైతులకు అయోమయానికి గురిస్తోంది. మిగిలిన గ్రామాల రైతుల పరిస్థితి కూడా ఇలాంటి సమస్యలు తలెత్తితే జవాబుదారి ఎవరని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో లోపాలు సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా: వైసీపీ

విశాలాంధ్ర - చెన్నూరు : కొంతమంది తెలుగు దేశం పార్టీ చోటా నాయకులు వారి తాహతకు మించి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని, వారు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధమని, మీరు సిద్ధమా.. అంటూ కమలాపురం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు అన్వర్ హుస్సేన్, జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రబ్బులు సవాల్ విసిరారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ బుధవారం కొంతమంది టిడిపి నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం జరిగిందని వారికి అభివృద్ధి అంటే ఏమిటో తెలియదని పేర్కొన్నారు. ప్రజాసేవ అంటే లాడ్జిలో కూర్చుని సెటిల్మెంట్లు చేయడం కాదని, మా నాయకుని వలె నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలకు అనుగుణంగా ఉండటం అన్నారు. మీ కమిషన్ల కోసం హజ్ హౌస్ ను ఎవరికీ ఉపయోగపడనిచోట నిర్మించారని, దుల్హన్ పథకం టిడిపి హయాంలో 50,000 ఇస్తే వైసిపి ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తుందన్నారు. రంజాన్ తోఫా మీ హెరిటేజ్ లో నిల్వ ఉన్న పాచిపోయిన నెయ్యి, కుళ్ళిపోయిన సేమియాలు ఇచ్చే రకం కాదని పేర్కొన్నారు. మా ప్రభుత్వం సొంత రాష్ట్రం నుండి హజ్ కు పోయే ఏర్పాట్లు ప్రభుత్వం చేసింది అన్నారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు మేలు చేసింది చెప్పుకుంటూ పోతే మీరు పారిపోతారు అంటూ వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమలాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరీం, మునీర్, భాషుమియ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పేదల ఇంటి వద్దకే డాక్టర్ల బృందాన్ని పంపి అక్కడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మంచి చికిత్స అందించేందుకు ఫ్యామిలీ పిజిసియన్ డాక్టర్ లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఫ్యామిలీ ఫిజీషియన్ రాష్ట్ర పరిశీలకులు(నోడల్ ఆఫీసర్) డాక్టర్ రమాదేవి అన్నారు, గురు వారం ఆమె మండలంలోని ఉప్పరపల్లె గ్రామంలో పర్యటించి అక్కడి ఆరోగ్య ఉప కేంద్రాలలో గ్రామీణ పేదలకు వైద్యం సక్రమంగా అందుతుందా, లేదా అని పరిశీలించారు, అలాగే అక్కడికి వచ్చిన పేషెంట్లను ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ అందుబాటులో ఉన్నారా, మీకు డాక్టర్లు సక్రమంగా వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించి అక్కడి పిల్లలకు వ్యక్తిగత శుభ్రతపై, అలాగే వైద్య వైద్య సేవలు అందించాలని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు వైద్యం అందించేటప్పుడు వారిని ఆప్యాయంగా పలకరించి వారికి వైద్య సేవలు అందించాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ బి చెన్నారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ క్లినిక్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పురపాలక సంఘం నందలి నగరిగుట్ట, బాకరాపురం, జయమ్మ కాలని యందు అధునా తన పరికరాలతో నిర్మిం చిన డా వై ఎస్ ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా అందిస్తున్న ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ వి నరసింహ రెడ్డి కోరారు. వాటిని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వై ఎస్ ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ల నందు ఒక డాక్టర్ యిద్దరు హెడ్ నర్సులతో పాటు అయిదుగురు ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బందితో కలిసి మొత్తం ఏడుగురు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అంతేకాకుండా 72 రకాల మందులు అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు.ఈ అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం గం 9.నుండి సాయంత్రం 4.గంటల వరకు పనిచేస్తాయని కావున ప్రజలు ఈ అర్బన్ హెల్త్ సెంటర్లు ను వినియోగించు కోవాలని ఆయన కోరారు.

భూ సమస్యలపైన దృష్టి పెట్టాలి:జడ్పీటీసీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న భూ సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా దృష్టి పెట్టాలని జడ్పీటీసీ సభ్యులు రామగోవిం దారెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డితో కలిసి తహసీల్దార్ ఈశ్వరయ్యతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనే అధికంగా భూ సమస్యలు, పేదలకు ఆన్‌లైన్ సమస్యలు ఉన్నాయని సమస్యలను పరిష్కరించే విధంగా తహసీల్దార్ దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చౌదరవారిపల్లె సర్పంచ్ పెద్దిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రోజు వారి గేటు రుసుమును రద్దు చేయాలి

విశాలాంధ్ర - మైదుకూరు : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మునిసి పాలిటీ సర్వసభ్య సమావేశం నందు ప్యాసింజర్ ఆటోలకు, వీధి విక్రయదారులకు సంబంధించిన తోపుడుబండ్లకు, రైతులకు సంబంధించిన కూరగాయ గంపలకు మునిసిపాలిటీ వేలమునందు రోజువారి రుసుము రద్దుచేసి వేలం నిర్వహించుకోవాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే కమిషనర్ కి వేలం నందు పై వాటికి వెసులుబాటు కల్పించాలని అలా కుదరని సందర్భంగా నేనే స్వయంగా డబ్బులు చెల్లిస్తానని తెలిపారు. దీనిపై ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, నియోజకవర్గ అధ్యక్షులు పి.భాస్కర్, నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ నందు పై వాటికి రోజువారి గేటు లేదని కావున మైదుకూరులో కూడా గేటు తీసుకోకూడదని వెంటనే వేలం టెండర్ నోటిఫికేషన్ నందు పై వాటిని తొలగించి టెండర్ కి పిలవాలని లేనిపక్షంలో పోరాటం చేయక తప్పదని వారు తెలిపారు. అలాగే మునిసిపాలిటీ అభివృద్ధికి బాలికల పాఠశాల భవనాలు, పాలిటెక్నిక్ కళాశాల, మున్సిపల్ స్టేడియం, పార్కు గవర్నమెంట్ ఐటిఐ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పి.పవన్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.షావలి, షాబుద్దీన్, ఖాదర్ బాషా, చిన్నా, రాజు, ఖాసిం పీరా, రవి, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వల్లూరు : ప్రజల సమస్యలు పరిష్కరించడమే కోసమే గడప గడప కార్యక్రమం వైసిపి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని కమలాపురం నియోజక వర్గం ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పుష్పగిరి, ఆది నిమ్మాయిపల్లి, మిట్టపల్లి, కొత్త గాలి వారి పల్లెలో మండల అధికారులతో కలిసి గడపగడప కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సమస్యలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటూ పింఛన్ ,అమ్మఒడి ,రైతు భరోసా, గృహాలు మొదలగు పథకాలు అందుతున్నాయా లేవా అని ప్రజల్లో మమేకమై ప్రతి ఒక్కరి సమస్యలు క్షుణ్ణంగా పరిశీలిస్తూ పథకాలు అందరి వారికి ఎందుకు రాలేదు అని అధికారులు అడిగి తెలుసుకుని వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇక పైన ఏదైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేశ్వరి, ఇన్చార్జ్ ఎంపీడీవో జుబేదా, ఎంఈఓ లిల్లెమ్మ,ఈఓపిఆర్డి ప్రసాద్, వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ముజీబ్, ఏపీఎం శైలజ ,పంచాయతీరాజ్ ఏఈ పవన్, వైసీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి , వైసిపి యూత్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ. శంకర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి వైసిపి నాయకులు నాగసుబ్బారెడ్డి , విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి, బాలిరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహస్వామి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం స్వామివారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మోదీ పాలనలో మీడియాకు స్వేచ్ఛలేదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ పాలనలో మీడియాకు స్వేచ్ఛలేదని కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఫ్రాన్స్‌కు చెందిన ఆర్ఎస్ఎఫ్ అనబడే అంతర్జాతీయ మీడియా పర్యవేక్షణ సంస్థ మీడియా స్వేచ్ఛపై 180 దేశాలలో సర్వే నిర్వహిం చారన్నారు. ఈ సర్వే ప్రకారం భారత్‌కు 161వ స్థానం లభించిందన్నారు. నార్వే, ఐర్లాండ్, డెన్మార్క్ దేశాలకు వరుసగా 1,2,3 స్థానాలు రాగా, పాకిస్థాన్‌కు 150వ స్థానం లభించిందన్నారు. శ్రీలంకకు 135వ స్థానం వచ్చిందన్నారు. ఆఫ్ఘనిస్తాన్ కూడా 152వ స్థానంలో ఉందన్నారు. భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హమన్నారు. మీడియా రంగాఇకి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర దేశంగా భారత్ ఉందని సర్వే వెల్లడించిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలోని కాలువ కట్ట ప్రధాన రహదారిపై బైక్ అదుపుతప్పి వ్యక్తితలకు తీవ్ర గాయాలు ఐనా ఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. అక్కల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన రామయ్య పోరుమామిళ్ల నుండి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రధాన రహదారిపై బైకు అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు యూత్ జోడో బూత్ జోడో రాష్ట్ర కోఆర్డినేటర్ నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ బెంగళూరు అర్బన్ గాంధీ నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించుతాదని పూర్తి విశ్వాసం మాకుందని ఇది కాంగ్రెస్ భవిష్యత్తు విజయాలకు ఒక మైలరాయిగా మారుతుందన్నారు. అలాగే ఈ విజయం జాతీయస్థాయిలోనూ పార్టీ పుంజుకోవడానికి దోహదం చేస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అలాగే కర్ణాటక ప్రజలు రాష్ట్రం నుంచి బిజెపిని సాగనంపడానికి ఆతురతతో ఎదురుచూస్తున్నారన్నారు. 2024 సంవత్సరంలో మా నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవడమే మా ఏకైక లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విన్సి జాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌర్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ నియామకం

విశాలాంధ్ర-సిద్దవటం : ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి గర్భిణీ స్త్రీలు, బాలింతలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతి నెలా చేపట్టే రిక్రూట్ మెంట్ లో సిద్దవటం సిహెచ్సీ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ నియామకం చేసినట్లు సిద్దవటం సిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మధుశేఖర్ తెలిపారు. సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలాజి స్ట్ సెలవులో వెళ్లడంతో గర్భిణీ స్త్రీ లు, బాలింతలు ఇబ్బంది పడ్డారు. గైనకాలజిస్ట్ నియామక విషయాన్ని రాజంపేట ఎంఎల్ ఏ మేడా మల్లికార్జున రెడ్డి డీసీహెచ్ఎస్ దృష్టికి తీసుకెళ్లి గైనకాల జిస్ట్ ను నియమించాల్సిందిగా కోరారు. ఈ మేరకు గైనకాలజిస్ట్ గా జ్యోత్స్న ను నియమించినట్లు వైద్యాధికారి తెలిపారు. సిద్దవటం సిహెచ్సీలో గర్భవతులకు, బాలింతలకు వైద్య సేవలు అందుబాటు లో ఉంటాయాని రోగులకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా శ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని కనుములోపల్లి గ్రామ పంచాయతీ జేఎంజే కళాశాల వద్ద వెలసిన శ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. లక్ష్మీనారాయణ జపం, నరసింహ హెూమం, లక్ష్మీ హెూమం, పూర్ణాహుతి కుష్మాండబలి, ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ సహస్రనామావళి, లక్ష్మీ సహస్రనామావళి, దీక్షా హెూమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. పాలెం చిన్న సుబ్బరాయుడు శ్రీమతి తిరుపతమ్మ లు వెలుగుపల్లె వాసుల ఆర్థిక సాయంతో ఒంటిమిట్ట రాజశేఖర్ కోలాటం చెక్కభజనల బృందం వారి చేత చెక్కభజనలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుఝామున గరుడసేవ ఊరేగింపు ఉదయం 10 గంటల 10 నిముషాల లోపు మిధునల గ్నమందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కళ్యాణంలో పాల్గొనదలచిన వారు 1116/- రూపాయలు చెల్లించాలని నిర్వాహకులు తెలిపారు.

టీడీపీలో చేరిన కుటుంబాలు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : పెద్దముడియం మం డలం లోని చిన్నము డియం, గర్శలూరు గ్రామాలలో పర్యటిం చిన జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బ రామిరెడ్డి. ఈ పర్యటనలో భాగంగా చిన్న ముడియం గర్శలూరు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ శివనాథ రెడ్డి అధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ నాపై మరియు పార్టీ అధినాయకత్వం పై నమ్మకంతో పార్టీలోకి చేరిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ నమ్మివచ్చిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారి అభ్యున్నతికి కృషి చేస్తానని. అంతే కాకుండా రానున్న ఎన్నికల్లో అందరం కలసి కట్టుగా పనిచేసి ఈ సైకో ప్రభుత్వాన్ని గద్దెదించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి ని చేసుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులవు తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నవనీశ్వర్ రెడ్డి, రాయల్ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,తులసి రెడ్డి, నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

కార్మికులకు ఎంపీపీ సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: పంచాయతీ కార్మికులకు మండల ఎంపీపీ వీరనారాయణ రెడ్డి చేతుల మీదుగా మండల ఎంపీడీఓ వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ రామయ్య, పంచాయతీ కార్యదర్శులుతో కలిసి కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల జరిగిన బ్రహ్మంగారి మహెూత్సవాలకు పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వాళ్లు ప్రత్యేక దృష్టి పెట్టి తనవంతు కృషి చేశారని, వారి సేవలను గుర్తించి శాలువాతో, పూలమాలలో సత్కరించి కొంత గౌరవ వేతనాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహెూత్సవాలు వారం రోజులు రోడ్లపైన చెత్త చెదారాలు శుభ్రం చేసుకుంటూ బ్లీచింగ్ ద్వారా కూడ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెంట్ రామాంజి నేయులు, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జునరావు, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, వైకాపా కన్వీనర్లు జోగయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



మండల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీలోని అంగన్‌వాడి సెంటర్ ప్రాంగణంలో వెలసిన కంప చెట్లను గురువారం యువ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి సొంత నిధులతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు చదువుకునేందుకు వచ్చే అంగన్‌వాడి సెంటర్ల చుట్టూ కంప చెట్లు విరివిగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా వుండడమే కాకుండా విషపురుగులు సెంటర్లలో వచ్చే ప్రమాదం వుండడంతో స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అధికారులు, నాయకులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఆవేదనకు గురయ్యారు. మండలంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే తమ సొంత నిధులతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ విధంగా మండలంలోని సమస్యలపై అధికారంలో లేకున్నా తన సొంత నిధులతో పరిష్కారం చేస్తున్న యువ నాయకుడు మేడా విజయశేఖర్ రెడ్డిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నిరసన

విశాలాంధ్ర-ములకలచెరువు : విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను నిరసిస్తూ పట్టణంలోని జాతీయ రహదారిపై సిపిఐ మండల కార్యదర్శి అంజనప్ప, టౌన్ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేస్తే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై కార్మిక సంఘాలు, వామపక్షాలు ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీసు ఎదురుగా రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి నాయకులు టి. హరేంద్రనాథ్ శర్మ, ప్రభాకర్ రెడ్డి, కృష్ణప్ప, మురళి, తిరుమల దేవా, రెడ్డప్ప, మస్తాన్, శోభ, అనసూయ, రమణ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతోనే ఉపాధి

విశాలాంధ్ర-కలికిరి : సాంకేతిక విద్యను అభ్యసించినప్పుడే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షిక, ఉద్యోగ విజయోత్సవం ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ సాంకేతిక విద్యపై నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. అనంతరం ప్రిన్సిపల్ విద్యార్థులు చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధించడం హర్షణీయమన్నారు. ఈకార్యాక్రమంలో తహశీల్దార్ భాగ్యలత, ఎంపిడిఓ గంగయ్య, జడ్పిటిసి పద్మజ, లోకవర్ధన్, ఎంపిపి నూర్జహాన్, డా. శివరామక్రిష్ణ, పాల్గొన్నారు.

తెల్లదోమలను నివారిద్దాం

విశాలాంధ్ర-కలికిరి : మండలంలోని వంకగడ్డపలిలో టి. రాచయ్య కొబ్బరి తోటను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వై పీరు సాహెబ్, ఎడిఎ ఎంవి.శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారున మాట్లాడుతూ జిల్లాలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలైన కొబ్బరి, సీతాఫలం, అల్లనేరేడు, మామిడి తోటలో ఈ మధ్యకాలంలో సర్పిలాకార అనే తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. ఆశించిన మొక్కల భాగాలైన ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకుల పసుపు రంగు మారడం, ఉధృతి ఎక్కువైనప్పుడు మసి తెగులు ఆశించి ఆకులన్నీ ఎండిపోవడం జరుగుతుందని తెలిపారు. పసుపు రంగు జిగురు అట్టలు చెట్లకు అమర్చడం, వేప నూనె 1500 పిపిఎం రెండు మిల్లీలీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి, ఐసోరియ ఫిమరోజియా 5 మిల్లీ లీటర్లు లీటర్ నీటి కలిపి పిచికారిచేయడం వలన సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో విహెచ్ఎ రోషన్ అరా, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెద్దమండ్యం : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని ఎంపిపి, జడ్పిటిసి, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండలంలోని వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ తమ పరిధిలో గల అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత మీదేనన్నారు.సమావేశంలో ఎంపిడిఓ శ్రీధర్రావు, జడ్పిటిసి పీరమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని, సచివాలయం మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, కో-ఆప్షన్ ఖాద రవల్లి, సర్పంచ్లు బాషా, బయ్యారెడ్డి, విశ్వనాథ్, విజయకుమారి, విశ్వ నాథ్ రెడ్డి, పద్మావతి, తిరుపాల్, సరస్వతి, పిరాంబి, జయమ్మ, ఎంపిటిసి జయరామ్, రవితేజ, చాను, ఎపిఒ మురళి, ఎపిఎం మధు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నర్సరీ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-ములకలచెరువు : పిటియం మండలంలోని నిర్వాహకులందరూ తప్పనిసరిగా ఉద్యానవన శాఖ అనుమతులు పొందాలని ఉద్యాన వనశాఖాధికారి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం నర్సరీ యజమానులు ఆర్బికె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతిఒక్కరు అనుమతులు పొందాలని, రైతులకు నాణ్యమైన నారును అందించాలన్నారు. మొక్కల అమ్మకానికి సంబంధించిన వివరాలు రైతులకు బిల్లులు ఇవ్వాలని చెప్పారు. రైతులకు మొక్క నాణ్యత గురించి వివరించాలన్నారు. ప్రతిరోజు వ్యవసాయాధికారులు పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఒ ప్రేమలత, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

సారాయి ఊట ధ్వంసం -కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్.పి డాక్టర్ రాజ్ కమల్ ఆదేశాల మేరకు పీలేరు ఎస్ఈబి సిబ్బంది, కె వి పల్లి పోలీస్ సిబ్బంది మరియు రాయచోటి డీటీఫ్ సిబ్బంది కలసి కె .వి . పల్లి మండలము, జిల్లెలమంద తాండా గ్రామము నకు చుట్టు ప్రక్కల గల అడవి ప్రాంతం లో దాడులు చేయగా సుమారు 500 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ వై . గురు ప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో కె .వి . పల్లి పోలీస్ సిబ్బంది, డీటీఫ్ రాయచోటి సిబ్బంది పాల్గొన్నారు.

భూ సేకరణ పరిహారం పంపిణీ త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జాతీయ రహదారులు ఎన్ హెచ్ 71 మదనపల్లి నుండి పీలేరు, ఎన్ హెచ్ 716 కడప నుండి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్ పరిధిలో ఇప్పటికే సేకరించిన భూములకు వేగంగా పరిహారం పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులకు సేకరించిన భూములకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం చెల్లింపు అంశంపై తహసీల్దార్ లు, ఎన్ హెచ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎన్ హెచ్ 71 కింద మదనపల్లి నుంచి పీలేరు వరకు వాయల్పాడు, కలికిరి, మదనపల్లి, పీలేరు నాలుగు మండలాల్లో సేకరించిన భూములకు సంబంధించి పరిహారం చెల్లింపు ఇంకా కొంత పెండింగ్ ఉందని, త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్.హెచ్ 716 కింద కడప నుంచి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్ కు సంబంధించి 72 కిమీల మేర నిర్మిస్తున్న జాతీయ రహదారిలో నందలూరు, రాజంపేట, ఓబులవారిపల్లి పుల్లంపేట, రైల్వేకోడూరు 5 మండలాల్లోని 24 గ్రామాల పరిధిలో ఇప్పటికే సేకరించిన భూములకు సంబంధించి పరిహారం చెల్లింపు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారులకు త్వరితగతిన పరిహారం చెల్లించేందుకు తహశీల్దార్లు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, ఎన్ హెచ్ అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఈ-కేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని పెన్షనర్ దారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించు కోవాలని రాజంపేట పెన్షర్స్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పిల్లి పిచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ములో ఆయన మాట్లాడుతూ రాజంపేట ట్రెజరీ ఆఫీస్ నందు ప్రతి పెన్షనర్ దారుడు ఆధార్ కార్డు, దానితో లింక్ అయిన మొబైల్ ఫోన్ ను తీసుకొని పెన్షన్ పొందే ట్రెజరీలో గాని లేక ఏదైనా కంప్యూటర్ వర్క్ చేసే వారి వద్ద తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని పాటూరు పంచాయితీలో వెలసిన కాసాలగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. గ్రామ ప్రజలు విరివిగా పాల్గొని స్వామి కళ్యాణాన్ని విజయవంతం చేయడం జరిగింది.

గిరి పుత్రులకు ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: ఆంధ్రప్రదేశ్ వ్య వసాయ కార్మిక సంఘం బికేఎంయు మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నేడు మదన పల్లి మండలం చిన్న తిప్ప సముద్రం గ్రామం లోనే అడ్డకొండ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 347 48 లో ఉన్న ప్రభుత్వ భూమిలో గిరిజన యానాదులకు ఎనిమిదో విడత భూ పంపిణీలో అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయాలని గురువారం అడ్డకొండ వద్ద ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు మేరకు హరిజన గిరిజన దళిత వర్గాలకు గిరి పుత్రులకు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మిగులు భూములు ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరా చొప్పున పంపిణీకి అనువుగా ఉన్నాయని ఆ కమిటీ సిఫారసులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే మురళి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధన్న మునికాటయ్య మల్లేష్ కిషోర్ వెంకటేష్ గోపాల్ నిర్మల కుమారి శివమ్మ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

హస్తకళల రాష్ట్ర డైరెక్టర్‌గా నిర్మలాదేవి

విశాలాంధ్ర-కలకడ : జానపద నాట్యకళ, హస్తకళల రాష్ట్ర డైరెక్టర్‌గా నిర్మలాదేవి ఎంపికయ్యారు. బుధవారం విజయవాడలో శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో ఆంధ్రప్రదేశ్ జానపదాలు, నాట్యకళలు, హస్తకళలు డైరెక్టర్ రాయచోటకి చెందిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిదం బరరెడ్డి సతీమణి నిర్మలాదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా కుటుంబానికి గౌరవిచ్చి నాకు ఈ పదవి లభిం చినందుకు సహకరించిన ఎంపీ మిధున్రెడ్డి, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి రోజా, ఆవుల విష్ణువర్ధనరెడ్డికి అభినందనలు తెలిపారు.

భూ విషయంలో ఘర్షణ : కేసు నమోదు

విశాలాంధ్ర-కలకడ : భూతగాదాలతో ఘర్షణ పడగా కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రెడ్డి బాబు తెలిపారు. మండలంలోని కదిరాయి చెరువుకు చెందిన కోటకొండ వెంకటేశును అదే గ్రామానికి చెందిన ఉసిరికాయలు శ్రీనాధకు భూతగాదాలు ఉండడంతో ఈనెల ఒకటవ తేదిన సాయంత్రం శ్రీనాధ జెసిబితో పొలంలో పనులు చేయబోతుండగా వేంకటేశు వెళ్లి ఆ పొలం తనదని అడ్డుకోగా ముద్దాయిలు ఉసిరికాయల శ్రీనాధ, అతని భార్య సుజాత, అతని అన్న వెంకటరమణ, వారి బంధువు మల్లిఖార్జున అను వారు రాళ్ళు, కర్రలతో వేంకటేశు పై దాడి చేసి కొట్టినట్లు తెలిపారు. వారికి భయపడి వేంకటేశు కదిరాయచెరువు వూరి లోకి వచ్చి వుండగా, సాయంత్రం తిరిగి వచ్చి వేంకటేశు పై దాడి చేసి కర్రలతో కొట్టినట్లు, అడ్డుపడిన గ్రామస్తులు రామ్మోహన్, అతని అన్న శ్రీరాములు పై కూడాపె ఆ నలుగురు దాడి చేసి కర్రలతో కొట్టినట్లు బుధవారం వెంకటేసు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంకటేశు పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

సామాన్యులకు భారంగా మారిన గ్యాస్ ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర-రామాపురం : స్థానిక మహిళా సమైక్య కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 400 రూపాయలు ఉన్న ధర నేడు కేంద్ర ప్రభుత్వం పెంచడంతో 1200 రూపాయలు చేరిందని, ఈ స్థితికి రావడం కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ పనితీరుకు నిదర్శనమన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూ ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తులకు ఆర్థిక విధానాలను అనుకూలంగా మలిచి ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. సామాన్య ప్రజలు రెండు పూటలా భోజనం చేయలేని స్థితి నెలకొందని, కోట్లాది మంది దారిద్రంతో జీవనం కొనసాగిస్తున్నా బీజేపీ ప్రభుత్వం ధరలను తగ్గించక నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. పెంచిన గ్యాస్ రూ 500 ధరకు ఇవ్వాలని , లేని పక్షంలో గత పాలకులకు పట్టిన గతి బీజేపీకి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల నాయకురాలు సుబ్బమ్మ కృష్ణవేణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మూడో రోజున భూముల పరిరక్షణ సమితి నిరాహార దీక్ష

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : శ్రీ గంగమ్మ తల్లి ఆలయ భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకట్రామ రాజు, కో కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు మరియు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ లక్కిరెడ్డిపల్లి అధ్యక్షులు ఎస్సార్ ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ భూముల పరిరక్షణ కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మేధావుల సంఘ సభ్యులు డాక్టర్ పాలగిరి శ్రీనివాస రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీరల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. లక్కిరెడ్డిపల్లి మండ లంలోని అనంత పురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయ భూముల ను సంరక్షించడానికి మొదలుపెట్టిన ఈ పోరాటము సమస్య పరిష్కారం అయ్యేంత వరకు కొనసాగిస్తామని తెలిపారు. శ్రీ గంగమ్మ తల్లి భూముల పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు తిరుపతి శ్రీరాములు, తిరుపతి ఈశ్వరయ్య, తిరుపతి వెంకటరమణ, శంకరయ్య, చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుడుముల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద గజపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ బత్తల హరిబాబు, టీవీ రమణయ్య, మరియు గంగమ్మ దేవత భక్తాదులు మూడవరోజున లక్కిరెడ్డి పల్లె ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

ఘనంగా గంగమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేల్ గ్రామం నందు గురువారము నాడుశ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు పొంగుబాలు కార్యక్ర మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించి కాయ కర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖులు వైఎస్సార్సీపీ జనసెన తెలుగు దేశం పార్టీకి చెందిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు బాషా కుమారులు జవహర్ బ్రదర్స్ తండ్రి జ్ఞాపకార్థం వేలాది మంది ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, రమణా రెడ్డి, మలిశెట్టి వెంకట రమణతదితరులు అమ్మ వారిని దర్శించికాయకర్పూరము సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

జాతర సందర్భంగా మజ్జిగ పంపిణీ: శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా కృషి యూత్ అధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు దాదాపు పదివేల ప్యాకెట్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ మహేశ్వర రెడ్డి కృషియూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యపై నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర -రామసముద్రం: ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వద్దని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీపీ డాక్టర్ బి ఎం కుసుమకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నవాజ్ భాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అధికారులు ప్రజల సమస్యలపై తక్షణం స్పందించి పరిష్కరించాలని ఆదేశిం చారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలుతప్ప వన్నారు అభివృద్ధిక్షేమం రెండు కళ్లు లా వైకాపా ప్రభుత్వం పనిచే చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి వైసిపి వెంకటరమణారెడ్డి తాసిల్దార్ దైవరాజన్ ఎంపీడీవో సురేష్ బాబు ఎస్సై చంద్రశేఖర్, అధికారులు, ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

గిరిజనుడిని చితకబాదిన ఎస్ఇబి సిఐపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం ఉల్లగట్టుపోడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంబడి మధు అనే భూస్వామి మామిడి తోటలో కాపలా ఉంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజనుడు కంబాల వెంకటరమణను కోడూరు ఎస్ఇబి సిఐ కొత్తకోట మోహన్, మరియు ఆయన డ్రైవర్ చిరంజీవి కలసి సారా కాచె వారికి నీళ్లు ఇస్తున్నావా అని బెదిరించి అమానుషంగా ఒళ్ళంతా కమిలిపోయే విధంగా చితకొట్టి గాయాలకు గురి చేశారని గురువారం గిరిజనుడు కంబాల వెంకటరమణ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కు ఫిర్యాదు చేశాడు. మేము కొట్టిన విషయం బయట వారికి ఎవరికైనా చెప్పితే చంపుతామని బెదిరించినందువలన ఆ భయంతో ఎవరికి సకాలంలో చెప్పలేకపోయా నని ఫిర్యాదులో పేర్కొన్నాడు. నాకు రెండు సార్లు కడుపు ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంగా ఉన్నాను అని చెప్పిన వినకుండా నా ఒళ్ళంతా ఎర్రగా కమిలిపోయే విధంగా కొట్టి అనారోగ్యానికి గురి చేసిన సీఐ పైన ఆయన డ్రైవర్ చిరంజీవిపైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు. సిఐ, డ్రైవర్ చిరంజీవి ఇద్దరు చితక కొట్టడం వలన మళ్లీ నేను ఆసుపత్రికి పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. నాకు న్యాయం జరగని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు పోతానన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలో కల్పనాయుని చెరువు గ్రామం మూలపల్లెలో గురువారం గ్రాండ్‌లో బోర్ వేయించి ట్రాన్సూర్మర్‌ను మండల ఉపాధ్యక్షురాలు నాగరాణి బాబు. ఉప సర్పంచ్ రాఘవలు ప్రారంభించారు. ఆ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఇన్ని బోర్లు వేసినా నీళ్లు పడక విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతుంటే ఇటీవల ఈ సమస్యని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ అధికారులని అదేశించారు. సంబంధిత అధికారులు వెంటనే సమస్య ని పరిష్కరించి 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ని ఏర్పాటు చేసారు. గ్రామ ప్రజలు నీటి దాహం తీరినందుకు హర్షం వ్యక్తం చేశారు.

నయనానందకరం లక్ష్మీనారసింహుని కళ్యాణం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె మండలంలోని మర్రి చెట్టు క్రాస్ వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నారసింహుని ఆలయంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహుని కల్యాణం గురువారం నయనానందకరంగా, వైభవోపేతంగా జరిగింది. అన్నమయ్య జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రామాపురం ఏ.పి.వో. సురేంద్రనాథ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణో త్సవ కార్యక్రమానికి రాయచోటి ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ప్రార్థించారు. వంద లాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిం ది. కుర్నూతల అగ్రహారంకు చెందిన వెంకటనారాయణ శాస్త్రి వారి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమము ను ఏర్పాటు చేశారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల లో బాణసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి రెడ్డేయ్య, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, ఎంపిటిసి శంకర్ నాయుడు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు నాయకత్వంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనెపల్లి చిన్న ఆధ్వర్యంలో గురువారం ఉదయం టిడిపి ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాభివందనాలు తెలియజేశారు. ఎమ్మెస్ రాజు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి మండల అధ్యక్షులు కొమ్మా శివ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రతోటి సురేష్, ఐటిడిపి వలిమి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుడిగా రాచరాయుడు

విశాలాంధ్ర -సుండుపల్లె : రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి సుండుపల్లె మండల బిజెపి అధ్యక్షునిగా డి. రాచరాయుడుగా నియమించడం జరిగింది. అలాగే మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయుడుతో పాటు మరొక్క ప్రధాన కార్యదర్శిగా జె.నాగమునయ్యను నియమించడం జరిగింది. నూతన మండల అధ్యక్షుడు డి.రాచరాయుడు మాట్లాడుతూ మండలంలో అందరిని సమన్వయం చేసుకుంటూ సీనియర్ నాయకులు సహాయ సహకారములతో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మనవి చేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామజగదీష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, జిల్లా సీనియర్ నాయకులు గోపాల్ రాజు, వెంకట్రామరాజు, సత్యం నాయుడు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుబ్బరామరాజు, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ నాయుడు, నాగ మునయ్య, పాల్గొనడం జరిగింది.

మేలైన జీవితానికి ఆధారం పౌష్టికాహారం

విశాలాంధ్ర-పీలేరు: బలమైన భవిష్యత్ తరాల దృశ్య జనాభాలో అత్యంత ప్రాధాన్యత గల వర్గం కౌమార దశ అని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు.బుధవారం పి.హెచ్.సి. తలుపుల ప్రధానవైద్యాధి కారి, రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు సమీప సూరప్పగారిపల్లి గ్రామ యువతకు లియువత- పోషకాహారం ఆవశ్యకతలి అంశముపై ఆరోగ్య బృందం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యువత చాలా వరకు ఆరోగ్యం, విద్యా, పోషణ, తో పాటు ఆరోగ్యక రమైన ఆలోచనలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, కౌమారం నుండి వయోజన దశకు పరివర్తన విజయంతం కావాలం టే పౌష్టికారం పై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన వయస్సు కూడా ఇదేనని కొండయ్య వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పీ. హెచ్.ఎస్. వెంకటసుబ్బమ్మ ,పర్యవేక్షకులు కృష్ణయ్య, ఏ.ఎన్.ఎం.నాగవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వస్థల ఆక్రమణపై కలెక్టర్ కు పిర్యాదు
ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న తాసిల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోరాన్ చెరువు పంచాయతీ గేటు సమీపంలో గాలివీడు-రాయచోటి ప్రధాన రహదారిలో ఉర్దూ స్కూల్ కు ప్రక్కన ఆక్రమణకు గురౌతున్న ప్రభుత్వ స్థలంపై అదే గ్రామానికి చెందిన అధికారపార్టీ మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి మంగళవారం కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పిర్యాదు దారుని కథనం మేరకు సర్వే నంబర్ 945/1 లో 5 సెంట్లు, 945/4 లో 2 సెంట్లు ప్రభుత్వ భూమిని స్థానిక వ్యక్తి ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ భూమిని సదరు వ్యక్తి గతంలో ఆక్రమణకు ప్రయత్నించగా స్థానిక ప్రజలు అడ్డుకుని అప్పటి తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా సదరు తాసిల్దార్ సర్వే చేయించి ఆభూమి ప్రభుత్వ భూమిగా గుర్తించి ఆస్థలంలో సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు.గత మూడు రోజులుగా రెవెన్యూ వారు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను తొలగించి భవన నిర్మాణాలను తిరిగి చేపట్టారని ఆరోపించారు. మొత్తం 7 సెంట్లు ఆక్రమణకు గురైన భూమి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం ఒక సెంటు రూ.25 లక్షలు కాగా మొత్తం భూమి రూ.1.75 కోట్లు విలువ చేస్తున్నదని పేర్కొన్నారు.విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని తన పిర్యాదులో స్పష్టం చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ తాసిల్దార్‌కు చారవాణి ద్వారా ఆస్థలంలో చేపట్టిన నిర్మాణా లను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.ఈ విషయంపై తాసిల్దార్ దైవా దీనం స్థానిక రెవెన్యూ యంత్రాంగంతో కలసి పోలీసుల సహాయంతో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని పరిశీలించి నిర్మాణాలను అడ్డుకున్నారు.

వచ్చే వారం కల్లా ఎత్తిపోతల పథకం భూ సేకరణ ప్రక్రియ పనులు పూర్తి కావాలి

- శ్రీనివాస్ రిజర్వాయర్ ను ఆగస్టులో కురిసే వర్షంతో నింపుదాం
- ఆలోగా పెండింగ్ పనులు ఏవైనా ఉంటే త్వరగా పూర్తి చేయండి
- పింఛా ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయండి
- సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వచ్చే వారం కల్లా ఎత్తిపోతల పథకం (లిఫ్ట్ స్కీం) భూ సేకరణ ప్రక్రియ పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎత్తిపోతల పథకం, ముదివేడు బ్యాలెన్స్ రిజర్వాయర్, తదితర ప్రాజెక్టుల భూసేకరణ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ....ఆగస్టు మాసంలో కురిసే వర్షాలకు శ్రీనివాస్ రిజర్వాయర్ నీటితో నింపుదామని, ఆలోగా పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. శ్రీనివాస్ రిజర్వాయర్ పెండింగ్ బిల్లులు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జరికోన ప్రాజెక్ట్ సంబంధించి భూ సేకరణలో భాగంగా శెట్టిపల్లి, దేవపట్ల గ్రామాలలో ల్యాండ్ అక్వేషన్స్ గురువారం కల్లా అవార్డు కావాలని ఆర్ డిఓను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని ఎత్తిపోతల పథకాలకు సంబంధించి వచ్చేవారం కల్లా ఫైనల్ ఆర్ అండ్ ఆర్ పూర్తి కావాలన్నారు. పెండింగ్ లేకుండా వచ్చే గురువారం నాటికి అవార్డు పూర్తి కావాలన్నారు. లక్కిరెడ్డిపల్లి లిఫ్ట్ స్కీమ్ సంబంధించి ఫారం సి, ఆర్ అండ్ ఆర్ వచ్చే గురువారం పూర్తి కావాలని తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల ఆఖరిలోగా రెవిన్యూ పరంగా భూసేకరణ ప్రక్రియలు పనులన్నీ పూర్తి చేసి అప్లోడ్ చేయాలన్నారు. ముదివీడు బ్యాలెన్స్ రిజర్వాయర్ సంబంధించి కురబలకోటలో పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తిచేయలన్నారు. జిఎన్ఎస్ఎస్ నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ ల్యాండ్ అక్వేషన్స్ ఎన్ని గ్రామాలు చేశారు, ఇంకా ఎంత పెండింగ్ ఉంది అడిగి తెలుసుకుని ఇంకా ఏడు గ్రామాలలో భూసేకరణ చేయాల్సిందని, ఆ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వచ్చే వర్షానికి పింఛ ప్రాజెక్టులో నీటిని నిల్వ ఉంచేందుకు రిటర్నింగ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి ప్రాజెక్టులో పనులు పురోగతిపై తెలియజేయాలన్నారు. అన్నమయ్య డ్యాం గురించి సంబంధించిన ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కిరణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర- రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో రాయచోటి (మం) అడ్లూరివాండ్ల పల్లి వాస్తవ్యులు గుంటిముడుగు పురుషోత్తం రాజు, భాగ్యశ్రీ దంపతుల కుమారుడు జి.కృతిక్‌రాజు మొదటి పుట్టినరోజు సంద్భంగా పురుషోత్తం రాజు,భాగ్యశ్రీ గార్ల ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండ పల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయం నందు అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు.అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జి. కృతీక్ రాజు కు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. అనంతరం దాతలు పురుషోత్తం రాజు,భాగ్యశ్రీ మాట్లాడుతూ ఈ రోజు మా కుమారుడు జి. క్రితిక్ రాజు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఈరోజు ఆశ్రమంలో అన్నదానం చేశారని తెలిపారు. రాబోయే రోజులలో కూడా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర,భాను ప్రకాష్, దాత కుటుంబ సభ్యులు రెడ్డయ్య రాజు,జయచంద్ర రాజు,చంద్రమోహన్ రాజు, రత్నమ్మ, సరోజమ్మ, మురళీధర్ రాజు, వృద్ధాశ్రమం మేనేజర్ సుబ్బయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7న ఆర్టీసీ స్థలాల లీజుపై సమావేశం: డిఎం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కలికిరి ఆర్టీసీ బస్టాండ్ లో ఈనెల 7న సమావేశం జరుగుతుందని పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు, ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా ప్రజారవాణ శాఖ అధికారి పి.రాము, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, (కమర్షియల్) కడప రమేష్ బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆసక్తిగల పారిశ్రామిక వేత్తలు, వ్యాపారుస్తులు సమావేశానికి హాజరు కావాలని, సమావేశంలో ఒయస్ (ఓపెన్ స్పేస్) 15 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడానికి సంబంధించిన అంశాల పై సందేహాలను, మరిన్ని అంశాలకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వ్యాపారస్తులకు వివరిస్తారని తెలిపారు.

ఘనంగా గురుదేవర మహోత్సవం

విశాలాంధ్ర-తంబళ్లపల్లి : మండలంలోని కొటాల రెవెన్యూ గ్రామం ఎద్దుల వారి కోటలో శనివారం నుంచి మూడు రోజులు పాటు ఎద్దుల వారి దేవరెద్దు దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ పెద్దన్న గురుదేవర మహెూత్సవం ఘనంగా జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. శనివారం ఎద్దులవారి ఇలుకాపులు సనాతన సాంప్రదాయం ప్రకారం ఈ గురుదేవర మహెూత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. శనివారం నడ్డి కొండ సారథి గుట్టలోని గురుదేవ గుహలో ఉన్న పూజా సామాగ్రిని తీసు కొస్తారన్నారు. దేవర ఇంటిలో సంప్రదాయ ప్రకారం నైవేద్యం తయారుచేసి సింహాసనం బావి వద్ద నిమ్మకంత గంగమ్మ తల్లికి వద్దు మారెమ్మకు, గురుదేవర స్వామికి నైవేద్యం సమర్పిస్తారన్నారు. రాత్రికి కోలాటం, చెక్కభజన, జక్కికి వంటి సాంస్కృతిక కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు హాజరై మహెూత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జయంతోత్సవాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని త్రిమూర్తి నగర్ సమీపంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పంద్రా నరసింహులు ఆధ్వర్యంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పదవ జయంతోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాఅలంకరణతో, పచ్చ తోరణాలతో అందంగా అలంకరించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి లక్ష్మీ నరసింహ స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తుల తాకిడి పెరిగిపోయింది. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కలికిరి : అభివృద్ధిని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ లో ఆంజనేయ వడ్డిపల్లి, కొత్త గాండ్లపల్లి, గరడపగారిపల్లి, అక్కన్నగారి కోట, అక్కన్న గారి కోట హరిజనవాడ, కలకడ మాదిగపల్లి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి బడుగు, బలహీన వర్గాల వారికి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజల ఆదరిస్తున్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. నవరత్నాల పథకాలు పేదవారికి కల్పతరువుగా మారాయని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం తగదన్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధిని చూసి తిరిగి వైఎస్ జగన్ను ముఖ్యమంత్రిని చేయడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

టిబి రహిత పంచాయతీల కోసం అందరూ సహకరించాలి

విశాలాంధ్ర- నిమ్మనపల్లి: ఈ రోజు జిల్లా ఆసుపత్రి మదనపల్లి అన్నమ య్య జిల్లా ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా .డేనియల్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి టిబి విభాగంలో బొమ్మన చెరువు, సి.టి. ఎమ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లకు నేషనల్ టీబి ఎలిమినేషన్ కార్యక్రమంలో భాగంగా 2025 లోపు మన పంచాయతీ ల నుంచి టిబి వ్యాధి ని పూర్తిగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ప్రతి టిబి యూనిట్‌లో మొదటి దశలో 5 పంచాయతీ లను టిబి రహిత పంచాయతీలుగా చేయడానికి పంచాయతీ లలో కల గ్రామ పంచాయతీ మెంబెర్ ల సహకారం అవసరం అని , ఇందులో సర్పంచ్ , ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ , అంగన్వాడీ , ఆశా కార్యకర్తలు, ఏ. ఎన్.ఎమ్ లు ఇతర సెల్ఫ్ వెల్ఫ్ గ్రూప్ సభ్యుల సహకారం ఎంతో అవసరం అని, వీరందరి సహకారంతో హెల్త్ సిబ్బంది తరచుగా పంచాయతీ లలో కల ప్రతి గ్రామంలో టిబి ఛాంపియన్ ల సహకారం తో ప్రజలకు అను నిత్యం టిబి మీద అవగాహన కల్పించాలని , పల్లెల లో ప్రధాన కూడలి లలో , స్కూల్ గోడల మీద టిబి అవగాహన పేయిటింగ్స్ లను వెపించాలని , ప్రతి నెలా పంచాయతీ ల లో జరిగే వి.హెచ్.ఎన్.సి మీటింగ్ నందు నిక్ష్యయ్ మిత్ర ల సహకారం తో టిబి మీద అవగాహన కల్పించాలని , మెడికల్ ఆఫీసర్ లు ప్రతి మూడు నెలల కొకసారి రిపోర్ట్స్ వెరిఫై చేసి పంచాయతీ అధికారుల సహకారం తో రిపోర్ట్స్ ను జిల్లా కి పంపాలని , అంతిమంగా టిబి రహిత పంచాయితీ గా గుర్తించి సెంట్రల్ గవర్నమెంట్ సహకారంతో మెడల్ లు ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. టిబి ఎలిమినేషన్ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ల దే ప్రధాన పాత్ర అని , మీరు క్షేత్ర స్థాయిలో తరచుగా టిబి లక్షణాలు కలవారిని గుర్తించి, ప్రతి ఒక్కరికి క్షయ నిర్ధారణ పరీక్షలు కొరకు సాంపెల్స్ ను లాబ్ కు పంపాలని , రెండు వారాలకు మించి దగ్గు , సాయంకాలం జ్వరం రావడం, ఆకలి మందగించడం , బరువు దగ్గడం, గళ్లతో పాటు రక్తం పడటం వంటి లక్షణాలు కలవారిని ఎప్పటికప్పుడు గుర్తించి తరచుగా గళ్ళ పరీక్ష కు పంపి ప్రజలను టిబి వ్యాధి నుంచి విముక్తి కల్పించాలని ,తరచుగా ప్రజలకు టిబి వ్యాధి మీద అవగాహన కల్పించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లకు , ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ప్రజలలో టిబి వ్యాధి లక్షణాలు కలవారిని వారి ఇంటి దగ్గరే గుర్తించడానికి టిబి క్లినిక్ లు నిర్వహించబో ఇంటి ఇంటికి కి ఆరోగ్య సిబ్బంది వెళ్లి టిబి లక్షణాల కల వారిని గుర్తించి వెంటనే గళ్ళ పరీక్ష కోసం గళ్ళ పరీక్షా కేంద్రాలకు రెఫరెల్ చేయాలని , ఒక వేళా టిబి ఉన్నట్లు అయితే టిబి కోసం మందులు పూర్తిగా ఉచితముగా పెట్టడం జరుగుతుంది అని అంధులకు అందరి సహకారం అవసరం అని చెప్పారు. క్షయ వ్యాధి నిర్మూలనకు అందరి సహకారం అవసరం అని, ప్రతీ ఒక్కరు బాధ్యత గా భావించి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నచో వెంటనే సమీపంలో కల ఆరోగ్య కేంద్రంకు వెళ్లి పరీక్షలు ఉచితముగా పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. టిబి అంటు వ్యాధి అని, ముఖ్యముగా పేద ప్రజలకు , అధిక జన సాంద్రత లో నివసించే వారికి, వయో వృద్దులకు, పిల్లలకు, యుక్త వయసులో ఉన్న వారికి వస్తుంది.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పి.పి.ఎమ్ కో ఆర్డినేటర్ శంకర్ మరియు మదనపల్లి టిబి యూనిట్ సిబ్బంది ప్రభాకర్, దయాలన్ , సుశీల , వనజ కుమారి, జ్ఞాన తిలగం పాల్గొన్నారు.

ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ గా డాక్టర్ కె.పి.రవీంద్ర

విశాలాంధ్ర-మదనపల్లి: అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం సమీపంలోని చారి త్రాత్మక ఆరోగ్యవరం మెడిక ల్ సెంటర్ నూతన డైరెక్టర్ గా డాక్టర్ కె.పి.రవీంద్ర నియమితులయ్యారు.ఈ మేర కు గురువారం రాయల సీమ డయాసిస్ బిషప్ డాక్టర్ ఐజాక్ వరప్రసాద్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బిషఫ్ వరప్రసాద్ మాట్లాడుతూ 110 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఇక్కడ మెరుగైన వైద్యం అందించడం జరుగుతోందన్నారు.అయితే ఇటీవల కాలంలో కుటుంబాల పాలన,పర్యవేక్షణలో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ఒడిదొడుకులను ఎదుర్కొన్నదన్నారు. గత డైరెక్టర్ ఇష్టానురీతిలో వ్యవహ రించడం వల్ల ఆరోగ్యం మెడికల్ సెంటరులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి నూతన పాలకవర్గాన్ని 2022 డిసెంబరులో రాయలసీమ డయాసిస్ పెద్దలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కె.పి.రవీంద్ర నియామకం రాయలసీమ డయాసిస్ నిబంధనకు లోబడి, చట్టబద్ధంగా జరిగిందన్నారు.ఇందులో రాజకీయాలు కానీ,వేరే ఉద్దేశ్యం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.గత డైరెక్టర్ కార్యాలయానికి తాళం వేసి వెళ్లడంతో రెవెన్యూ,పోలీస్ శాఖ సమక్షంలో తలుపులు బద్దలు కొట్టిన అనంతరం కె.పి.రవీంద్ర డైరెక్టర్ కుర్చీలో ఆశీనులయ్యారు. అదేవిధంగా ఆరోగ్యవరం నర్సింగ్ కళాశాల అడిషనల్ ఇంచార్జిగా డాక్టర్ డాక్టర్ శామ్యూల్ స్వరూప్ కుమార్ బాధ్యతలు చేపట్టగా,నూతన ట్రెజరర్ గా త్వరలోనే డాక్టర్ ధనరాజ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ డయాసిస్ ఆఫీసర్లు సి.సాల్మన్,యు. సాల్మన్,పి.ఎస్.వినయ్ కుమార్, ట్రెజరర్ మేరీ కుమార్ , ఆరోగ్యం మెడికల్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై సమీక్ష

విశాలాంధ్ర-పెద్దమండ్యం : స్థానిక పంచాయతీ ఎంపిడిఓ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులకు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్ను వసూళ్ళు వంద శాతం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమ నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ సర్వే, ఎస్ఓజి సర్వే వంద శాతం జరగాలని సూచించారు.

కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- తంబళ్లపల్లి : కెజిబివిలో 2023-24 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు (బైపిసి), ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. సుమతి ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఏప్రిల్ 20వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే రామాపురం మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి చేరు బాలికలు ఏప్రిల్ 27వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ పుష్పలత తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి 5వ తరగతి పూర్తయి ఉండాలని, పదవ తరగతి పాసైన బాలికలు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి చేతకాని వారు పాఠశాలకు వెళితే ఆన్లైన్ చేస్తారన్నారు.

తహశీల్దార్‌కు ఎండియు ఆపరేటర్ల వినతి

విశాలాంధ్ర-పెద్దమండ్యం : తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని 29 చౌకదుకాణ పరిధిలోని ఏడుగురు ఎండియు ఆపరేటర్లు తాహశీల్దార్ నిర్మలాదేవికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చౌక దుకాణం ద్వారా లబ్దిదారులకు అందజేస్తున్న నిత్యావసర సరుకులో ఇంటి వద్దకు వెళ్లి చేస్తున్నామని, అయితే మాకు మంజూరైన వాహనాలపై ఇన్సూరెన్స్ ఈ ఏడాది రూ.19000 రూపాయలు మా వ్యక్తిగత ఖాతా నుండి రికవరీ చేశారని, గతంలో ఇలా చేయలేదని వారు తాసిల్దార్ విన్నవించారు. కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, రవీంద్ర నాయిక్, మహబూబ్ బాషా, మల్లికార్జున, సురేంద్ర, ప్రభాకర్ పాల్గొన్నారు.

షాదీ మహల్ స్థలాన్ని పరిశీలించిన మైనార్టీ సంక్షేమ అధికారులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో నూతన మైనార్టీ సంక్షేమ అధికారులు గురువారం షాదీ మహల్ స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారులకు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా (యంగ్ స్టార్) సాధారంగా ఆహ్వానించారు. చిత్తూరు జిల్లా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారులు కొత్త షాదీ మహల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించడంతో పాటు నిర్మాణానికి అయ్యే ఏర్పాట్లపై పీలేరు సర్పంచ్ తో చర్చించారు. ఈ సందర్భంగా హబీబ్ బాషా మాటలాడుతు దిన,దినాభిరుద్ధి చెందుతున్న పీలేరు పట్టణంలో ముస్లింల కోసం అతి పెద్ద షాదీ మహల్ నిర్మాణం చేపట్టుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారులు ముఖేష్, హసీనా,సర్పంచ్,షేక్. హబీబ్ బాషా,మాజీ సర్పంచ్ హుమాయున్,జిల్లా సంయుక్త కార్యదర్శి గడి బాషా,ఏయంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్,హబీబ్,అభిద్,వార్డు సభ్యుడు మగ్బుల్ బాషా,జీలాని,హరిప్రసాద్ రెడ్డి,కల్లూర్ అలీ భాయ్, ఈఓ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్ష మేరకు పుట్టిన పార్టీ వైసీపీ

- ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల ఆకాంక్ష మేరకు మహానేత వైయస్సార్ సంక్షేమ సృష్టి పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ వైసిపి అని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమి కావాలో సుదీర్ఘ పాదయాత్రలో కనుగొని మేనిఫెస్టో తయారీ చేసి అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 90 శాతం మేనిఫెస్టోని హామీలు అమలు చేసిన పార్టీ కూడా వైఎస్ఆర్సిపి నే అన్నారు. వైఎస్ఆర్సిపి మెగా పీపుల్ సర్వే దాదాపు కోటి ఇండ్లకు చేరిందన్నారు. మేము ప్రజలకు ఏమి చెప్పాము, ఏమి చేశామో మేనిఫెస్టోతో సెల్ఫీ దిగుతామన్నారు. 2014 మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన టిడిపి ఏమి చేశారో చెప్పగలరా? మేనిఫెస్టో తో సెల్ఫీ కి సిద్దమేనా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో గెలుకోటములు సహజం, మేము 151 సీట్లతో గెలిచామన్న గర్వం మాకు లేదన్నారు. టిడిపి ఓడిపోయిందని కూడా వారి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను గౌరవిస్తామన్నారు. సాధారణంగా గెలిచిన పార్టీ నాయకులు ర్యాలీలు, సంబరాలు చేస్తారన్నారు. కానీ వైఎస్సార్సీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి విచారించడం, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడగడం దేశ చరిత్రలో బహుశా ఎక్కడ జరగలేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రాంతాల్లో 90 శాతం పట్టణ ప్రాంతాల్లో 80% ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. కరోనా సమయంలో ఆర్థిక ఇబ్బందులతో చితికిపోతున్న సమయంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి వలసలను నివారించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. నేడు చంద్రబాబు యాత్రలు చేస్తున్నారు, ఈ వయసులో ఆయన పోరాటపటిమ మంచిదే అని కానీ క్రెడిబుల్టి నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబు కొత్తగా ఎన్నికలకు వెళ్లడం లేదు. ప్రజలు ఆయనకు అవకాశం ఇచ్చారని 14 ఏళ్ళు సీఎం గా ఉన్నారు. ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. మేము చేసింది ధైర్యంగా చెప్పగలుగు తున్నామన్నారు. చంద్రబాబు ఏమి చేశారో చెప్పకుండా వ్యక్తిగత దూషణలు చేస్తూ కులాలను, మతాలను రెచ్చగొడుతూ ప్రాంతీయ విద్వేషాలు సృష్టిస్తూ యాత్ర చేస్తున్నారన్నారు. వైసిపి పాలనలో ఊర్లు,పట్టణాలు నిర్మితమవుతున్నాయని ఒక్క రాయచోటి ప్రాంతంలోనే తొమ్మిది వేల పక్క గృహాలు నిర్మాణం జరుగుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలలో తప్పు ఉంది, వాటిని తొలగిస్తాం, వేరే పథకాలు ఇస్తాం అని చంద్రబాబు చెప్పగలరా? ఎల్లో మీడియా ఉంది, ఏమి చెబితే అది రాస్తుందని వ్యక్తిగతంగా అందర్నీ రెచ్చగొడుతూ శాంతిభద్రతలకు భంగం వాటిల్లేలా చేయడమే చంద్రబాబు చేస్తున్న పని అన్నారు. రాజధాని వైజాగ్ అని చెప్పుకోవడానికి చంద్రబాబుకు సిగ్గుచేటని జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో ఈ మూడు సంవత్సరాల్లో విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. చిన్న ఆఫీసు కూడా వెళ్లకూడదని అనునిత్యం కోర్టులో స్టే తేస్తూ అడ్డుకుంటూ వస్తున్న వ్యక్తి చంద్రబాబు, అమరావతిని అవినీతిమయం చేశాడని రాజధాని నిర్మాణం సామాన్య విషయం కాదని సౌదీ అరేబియా,ఇండోనేషియాలో రాజధాని నిర్మాణంలో ఫెయిల్యూర్ ఎదుర్కొంటున్నాయన్నారు. మనకున్న ఆర్థిక వనరులతో రాజధాని నిర్మాణం అత్యంత కష్టంతో కూడుకున్నదని విశాఖపట్నం అభివృద్ధి చెందిన నగరమని, వైఎస్ఆర్సిపి ఏదైనా మంచి చేస్తుందంటే ప్రతిదానికి అడ్డుకుంటున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రచారం కోసం హెలికాప్టర్లో తాపీ మేస్త్రీ ని తీసుకెళ్లి తీసుకెళ్లే నైజం చంద్రబాబుదన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ విషయంలో బండ వేశాడే తప్ప వాటికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజలకు అండగా ఉంటుంది, ప్రజలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అమరావతి అన్న, అమరావతి రైతుల అన్న మాకు ద్వేషం లేదని హైదరాబాదులో నిజాం పాలన నాటి నుంచి మహారాష్ట్రలోని నాగపూర్, సోలాపూర్ కర్ణాటకలో గుల్బర్గా ల ప్రాంతలా అన్ని వర్గాల సాంస్కృతిక సాంప్రదాయాల కలిగిన వారు ఐక్యమత్యంగా ఉండడంతో త్వరగా అభివృద్ధి చెందిందన్నారు. వైజాగ్ లో అలాంటి కల్చర్, అభివృద్ధి చెందిన నగరమని న్యాయ వ్యవస్థ నుంచి అన్ని అధిగమించి కేంద్రం నుంచి అనుమతులు రాగానే కర్నూల్ లో కూడా మరో రాజధాని ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, మునిసిపల్ వైస్‌చైర్మన్ ఫయాజుర్‌రెహమాన్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

- ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా యందలి వివిధ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిదిలో ఖాళీగా వున్న కార్య కర్తలు (14), సహా యకురాలు (53), మినీ అంగన్వాడీ కార్యకర్తలు (13) పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకార ము నియామకపు ప్రక్రియ నిర్వహిస్తా మ ని ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈ పోస్టుల ఖాళీల వివరాలు, అర్హతా ప్రామాణిక ముల వివరములు, నిర్ణీత దరఖాస్తు ఫారమును అభివృద్ధి పథక అధికారి వారి కార్యాలయము నుండి పొందవచ్చున్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమగు దృవీకరణ పత్రముల నకలులతో సంబంధిత శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి కార్యాలయములో 11-05-2023. వ తేది సాయంత్రం 5 గంటల లోపు ఇచ్చి తగు రశీదును పొందాలన్నారు. ఈ ప్రకటనను ఎటువంటి కారణములు లేకనే రద్దు పరచుటకుగాని, వాయిదా వేయుటకు గాని, కలెక్టర్, కమిటీ అధ్యక్షులు, జిల్లా స్థాయి ఎంపిక కమిటీ, అన్నమయ్య జిల్లా, రాయచోటి వారికి సర్వ హక్కులు ఉన్నాయన్నారు.

సైకో పాలనలో మాదకద్రవ్యాలకు బానిసలైన యువత: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సైకో పాలనలో యువతి యువకులు మాదకద్రవ్యాలకు బానిసలయ్యారని తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నా రు. జాతీయ తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు గురువారం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ఆంధ్రప్రదేశ్ కు భారీగా పెట్టు బడులు వచ్చేవని గుర్తు చేశారు. చంద్రబాబు తర్వాత అధికారంలోకి వచ్చిన సైకో వలన పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నాయన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు లేక పెడదోవ పడుతున్నారన్నారు. గతంలో 35 శాతం ఉన్న నిరుద్యోగులు సంఖ్య 73 శాతానికి పెరిగిపోయిందన్నారు. చంద్రబాబు హయాంలో దేశం మొత్తానికి ఆహారాన్ని అందించి అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జగన్ అధికారంలోకి వచ్చాక గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్ గా మారిందన్నారు. సమస్యల పైన నిలదీసినా అవినీతి అక్రమాల పైన మాట్లాడినా, వైసీపీ నుండి టిడిపిలోకి చేరినా నాయకులపై కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించే దుస్థితికి దిగజారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు, రాజంపేట పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు కొమ్మా శివ, మాజీ ఎంపిటిసి కట్టా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.